బెట్టింగ్ యాప్ నిర్వాహకులే టార్గెట్

19 మందిపై కేసులు నమోదు

ప్రమోటర్స్‌ను సాక్షులుగా చేర్చే అవకాశం
పంజాగుట్ట పీఎస్‌లో విచారణకు
హాజరైన యాంకర్ శ్యామల
పరారీలో మరికొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు
విదేశాల్లో ఉన్నవారికి లుక్‌అవుట్ నోటీసులు జారీ

సిటీబ్యూరో, మార్చి 24 (నమస్తే తెలంగాణ): బెట్టింగ్ యాప్స్ మూలాలపై నగర పోలీసులు గురిపెట్టారు. ఇప్పటివరకు యాప్స్‌ను ప్రమోట్ చేసిన సెలబ్రిటీలకు నోటీసులు ఇచ్చి కేసులు నమోదు చేసిన పోలీసులు.. ఇప్పుడు యాప్ యజమానులపై చర్యలకు రెడీ అయ్యారు. మొత్తం 19 మంది బెట్టింగ్ యాప్ ఓనర్లపై మియాపూర్ పోలీసులు కేసులు నమోదు చేశారు. జంగిల్ రమ్మి డాట్ కామ్, ఏ 23, యోలో 247, ఫెయిర్‌ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్77, వివి బుక్, ధనిబుక్ 365, మామ 247, తెలుగు 365, ఎస్ 365, జై 365, జెట్‌ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్రా365 యజమానులపై కేసులు నమోదు చేసినట్లు సమాచారం. ఇప్పటికే సినీ ప్రముఖులు, ఇన్‌ఫ్లూయెన్సర్లు సహా 25 మందిపై కేసులు పెట్టారు. తాజాగా యాప్‌ల యజమానులపై కేసులు నమోదు చేసి మొత్తం 19 మందిని నిందితులుగా చేర్చి విచారణ చేపట్టనున్నారు. ఇందుకోసం కేసులో కొత్త సెక్షన్లను జోడిస్తున్నారు. వారిని విచారించేందుకు అనుమతులు ఇవ్వాలంటూ మియాపూర్ కోర్టులో పోలీసులు మెమోలు దాఖలు చేశారు. ఇప్పటివరకు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన ఐదుగురిని పోలీసులు విచారించారు. మరో ఆరుగురిని విచారించాల్సి ఉండగా.. వారు మాత్రం అందుబాటులో లేరు. ఇమ్రాన్, హర్షసాయి దుబాయ్‌లో ఉన్నట్లు తమకు సమాచారమందుతుందని, మిగతా వారు కూడా వేరే ప్రాంతాలకు పారిపోయినట్లు తెలుస్తున్నదని పోలీసులు చెప్పారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేసిన ఇన్‌ఫ్లూయెన్సర్లు, యూ ట్యూబర్లు, నటులపై కేసులు పెట్టి వారి స్టేట్‌మెంట్ల ఆధారంగా మరి కొన్ని వివరాలు సేకరించిన పోలీసులు నిర్వాహకులపై కూడా కేసులు పెట్టారు. ఇన్‌ఫ్లూయెన్సర్లను సాక్షులుగా చూపెట్టే అవకాశమున్నట్లుగా తెలుస్తున్నది. ఇల్లీగల్ బెట్టింగ్‌కు నిర్వాహకులే బాధ్యులంటూ పోలీసులు ప్రాథమికంగా సాక్ష్యాధారాలు సేకరించారు. ఈ మేరకు వారిని విచారించడానికి అనుమతించమంటూ కోర్టును కోరారు.

యాంకర్ శ్యామలను విచారించిన పోలీసులు

బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌కు సంబంధించిన కేసులో సోమవారం యాంకర్ శ్యామల పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. తన అడ్వకేట్‌తో కలిసి వచ్చిన శ్యామలను పోలీసులు మూడున్నర గంటలకుపైగా విచారించారు. తాను ప్రమోట్ చేసిన యాప్‌ల వివరాలతో పాటు యాప్‌ల ప్రమోషన్ ద్వారా వచ్చిన ఆదాయం, బ్యాంక్ ఖాతాల వివరాలను పోలీసులు పరిశీలించారు. ఆ తర్వాత తాను ప్రమోషన్ చేయడానికి ప్రోత్సహించిందెవరనే కోణంలో శ్యామల విచారణ జరిగినట్లుగా సమాచారం. అయితే తాను పోలీస్ విచారణకు పూర్తిగా సహకరిస్తానని, బెట్టింగ్‌లకు పాల్పడటం తప్పు అని శ్యామల అన్నారు.

పరారీలో మరికొందరు..!

బెట్టింగ్‌యాప్‌లకు సంబంధించిన కేసులో ఇప్పటి వరకు టేస్టీతేజ, కానిస్టేబుల్ కిరణ్ గౌడ్, విష్ణుప్రియ, రీతూచౌదరి, యాంకర్‌శ్యామలను పంజాగుట్ట పోలీసులు విచారించారు. వీరితో పాటు మరికొందరిపై కేసులు పెట్టినప్పటికీ వారెవరూ ఇప్పటివరకు పీఎస్‌కు రాలేదు. ఇందులో ఇమ్రాన్, హర్షసాయి దుబాయ్‌లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మరికొందరు పరారీలో ఉన్నారని, విదేశాల్లో ఉన్నవారికి లుక్ అవుట్ నోటీసులు ఇస్తామని పోలీసులు చెప్పారు.

వారిపై కూడా చర్యలు తీసుకోండి

సెలబ్రిటీలపై పోలీసులకు యువకుడి ఫిర్యాదు

ఖైరతాబాద్, మార్చి 24 : బెట్టింగ్ యాప్ ఇన్‌ఫ్లూయెన్సర్లు, ప్రమోట్ చేసిన వారిపై కొరడా ఝులిపిస్తున్న నేపథ్యంలో కొందరు సెలబ్రిటీలపైనా కేసులు పెట్టాలంటూ ఓ యువకుడు పంజాగుట్ట పోలీసులను ఆశ్రయించాడు. సోమవారం సాయంత్రం పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ ఆవరణలో కమలాపురికి చెందిన హైదరాబాద్ గ్రీన్ సంస్థ అధ్యక్షుడు అర్జున్ గౌడ్ మీడియాకు వివరాలు వెల్లడించారు. బెట్టింగ్, గేమింగ్ యాప్‌లను సినీనటుడు షారుఖాన్, క్రికెట్ స్టార్ సచిన్, విరాట్ కోహ్లీ సైతం ప్రమోట్ చేశారని ఆరోపించారు. దానికి సంబంధించిన పత్రాలు ఉన్నాయని, వారిపై కూడా చర్యలు తీసుకోవాలని పంజాగుట్ట పోలీసులను ఆశ్రయించగా, బంజారాహిల్స్‌లో ఫిర్యాదు చేయాలని అక్కడి నుంచి పంపించి వేశారు.

'బెట్టింగ్ నిర్వాహకులకు త్వరలో నోటీసులు

మాదాపూర్, మార్చి 24: బెట్టింగ్ యాప్స్ పై ప్రమోషన్ చేస్తున్న పలువురు సెలబ్రిటీలపై పోలీసులు కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈనెల 19వ తేదీన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 20 మందిపై కేసులు నమోదు చేయగా.. తాజాగా సినీ నటుడు రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్‌తో సహా మొత్తం 25 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. నిందితుల జాబితాలో 19 బెట్టింగ్ యాప్‌ల యజమానులకు పోలీసులు త్వరలోనే నోటీసులు అందజేసి విచారణ చేపట్టేందుకు సన్న హాలు చేస్తున్నారు. ఇందులో ఏ –23 జిగిల్ రమ్మీ డాట్ కామ్, యోలో 247, ఫెయిర్ ప్లే, జీత్ విన్, వి బుక్, తాజ్ 77, ధని బుక్ 365, మామ 247, తెలుగు 365, ఎస్ 365, జె 365, జెట్ ఎక్స్, ప్యారీ మ్యాచ్, కాజు 777 బుక్, ఆంధ్ర 365 యాప్‌ల నిర్వాహకులు ఇందులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

PUBLIC NOTICE

The general public are hereby notified that my client M/s.Suchirindia Infratech Pvt. Ltd. is interested in purchasing the property as more particularly described in the schedule hereunder bearing Municipal No.8-2-284/3/A, Sy.No.129/55(Old) corresponding to new Sy.No.165(New) in T.S. No. 3, 4(P), 43 (P) Ward No. 11, Block 'D', Road No. 3, Banjara Hills, Hyderabad, Telangana total admeasuring 787 Sq. Yds and which is held by SYED SAMIULLAH SHAH HUSSAINI, SYED ASHRAF, MOHD. HASSAN SHAREEF, Sri AHMED PASH[illegible] & M.A. MAHBOOB ALI.

Therefore any person(s) having any claim in respect of the above referred properly or part thereof by way of sale, exchange, mortgage, charge, gift, maintenance, inheritance, possession, lease, tenancy, sub tenancy, lien, license, hypothecation, transfer of title or beneficial interest under any trust right of prescription or pre-emption under any agreement or other disposition or under any decree, order or award or otherwise claiming, howsoever are hereby requested to make the same known in **writing together with supporting documents to the undersigned at the undersigned office address or to my client address mentioned below within a period of 10 days of the publication** hereof failing which the claim of such person(s) will deemed to have been waived and/or abandoned.

SCHEDULE

All that piece or parcel of land admeasuring total 787 Sq. Yds, bearing Municipal No. 8-2-284/3/A, Sy. No. 129/55 (Old) corresponding to new Sy. No. 165 (New) in T.S. No. 3, 4(P), 43 (P) Ward No. 11, Block 'D', Road No. 3, Rear Side Banjara Hills, Hyderabad, Telangana and bounded, as follows:

East : Mosque, Lane and property of Mir Mehdi Ali
West: Part of land in Municipal No 8-2-289 belonging to Prashant K. Lahote. **North**: Road, **South**: Lane and property of Ale Hassan

Place : Hyderabad
Date : 24-03-2025.

SD/-
J. PHANINDRA KUMAR - ADVOCATE
H.No. B-655, NGO's Colony, Vansathalipuram, Hyderabad - 500 070
Hyderabad - 500 034 **Ph: 9247382015**
Or to
M/s. Suchirindia Infratech Pvt. Ltd.,
Plot No.58, Road No. 12, Extn Lane 11, MLA Colony, HUDA Heights, Banjara Hills, Hyderabad - 500 034

హామీల అమలుకు ఆశ వర్కర్ల డిమాండ్

అరెస్టు చేసిన పోలీసులు

కోఠి డీఎంహెచ్‌వో కార్యాలయానికి ర్యాలీగా వెళ్తూ నిరసన తెలుపుతున్న ఆశవర్కర్లను అరెస్టు చేస్తున్న పోలీసులు

జియాగూడ, మార్చి 24: ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి తమకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18,000 జీతం ఇవ్వాలని ఆశ వర్కర్లు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు ఆందోళన చేపట్టారు. సోమవారం చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆశ వర్కర్లను రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందులో భాగంగా సోమవారం కోఠిలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయం వద్ద పెద్దఎత్తున చేపట్టిన ధర్నాలో పాల్గొన్నారు. ధర్నాలో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. పోలీసులకు ఆశ వర్కర్లకు మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలోనే ఆందోళన చేపట్టిన ఆశవర్కర్లను పోలీసులు అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి తమకు ఇచ్చిన హామీ ప్రకారం జీతం రూ.18వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. మేం కూడా ఆడపిల్లలమే కదా సార్ అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించి పని భారాన్ని తగ్గించాలంని ఆశ వర్కర్లు తెలిపారు.

హైడ్రా పేరుతో సెటిల్మెంట్లు చేస్తే కేసులు

హైడ్రా చీఫ్ రంగనాథ్

హైదరాబాద్, మార్చి 24 (నమస్తేతెలంగాణ): హైడ్రా పేరుతో ఎవరైనా సెటిల్మెంట్‌లు చేస్తే కేసులు నమోదు చేస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. సోమవారం అసెంబ్లీ లాబీలో రంగనాథ్ మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేశారు. ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై ఇప్పటికే చాలా కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. హైడ్రా పేరుతో సెటిల్మెంట్ చేసే అధికారులను ఉద్యోగం నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నుంచి ఫిర్యాదు అందినట్లు చెప్పారు. హైడ్రాకు ఎవరు ఫిర్యాదు చేసినా..వెంటనే వారికి ఎక్నాలజిమెంట్ ఇస్తున్నామన్నారు. అనిరుధ్‌రెడ్డి ఫిర్యాదుపై చర్యలు ప్రారంభించామన్నారు. మ్యాన్‌హాట్ వాళ్ళు ఎఫ్‌టీఎల్ పరిధిలో డంపింగ్ చేశారన్నారు. గూగుల్ మ్యాప్స్‌లో ఆక్రమించినట్లు కనిపించడం లేదన్నారు. అయిన విచారణ చేస్తున్నామని చెప్పారు. అక్కడ వేసిన డంప్‌ను తొలగించమని ఇప్పటికే ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. కేవలం వంశీరామ్ మాత్రమే కాదని..ఆదిత్య,రాజ్ పుష్ప లాంటి బిల్డర్స్ కూడా డంపింగ్ చేశారన్నారు. వారిని కూడా అక్కడి నుంచి తొలగించాలని ఆదేశాలిచ్చినట్లు చెప్పారు.

నేడు ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో, మార్చి 24(నమస్తే తెలంగాణ): రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఇఫ్తార్ విందు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఏఆర్ పెట్రోల్ పంప్ నుంచి బీజేఆర్ విగ్రహం వరకు వెళ్లే ట్రాఫిక్‌ను నాంపల్లి వైపునకు మళ్లిస్తామని, బషీర్‌బాగ్ నుంచి ఏఆర్ పెట్రోల్ పంప్ వైపు బీజేఆర్ విగ్రహం నుంచి వచ్చే ట్రాఫిక్‌ను నాంపల్లి స్టేషన్ రోడ్‌లోని అబిడ్స్ ఎస్‌బీహెచ్ వరకు బీజేఆర్ విగ్రహం మీదుగా మళ్లిస్తామని ఆయన పేర్కొన్నారు. సుజాత స్కూల్ లేన్ నుంచి ఖాన్‌లతీఫ్‌ఖాన్ బిల్డింగ్‌కు వచ్చే ట్రాఫిక్‌ను సుజాత స్కూల్ జంక్షన్ వద్ద నాంపల్లి వైపుగా మళ్లిస్తామన్నారు. ట్రాఫిక్ ఆంక్షలు ఉన్న సమయంలో పంజాగుట్ట, వీవీ విగ్రహం, రాజీవ్ గాంధీ విగ్రహం, నిరంకారి, ఓల్డ్ సైఫాబాద్ పీఎస్, లక్డీకపూల్, ఇక్బాల్‌మినార్, రవీంద్రభారతి, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ జంక్షన్, బషీర్‌బాగ్, బీజేఆర్ విగ్రహం సర్కిల్, గన్‌ఫౌండ్రీ ఎస్‌బీఐ, అబిడ్స్ సర్కిల్, ఏఆర్ పెట్రోల్‌పంప్, నాంపల్లి, కేఎల్‌కే బిల్డింగ్, లిబర్టీ, హిమాయత్‌నగర్, అసెంబ్లీ, ఎంజెమార్కెట్, హైదర్‌గూడ జంక్షన్లలో ప్రయాణించవద్దని, నగర ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో పెట్టుకుని ప్రయాణాలు కొనసాగించాలని జోయల్ డేవిస్ సూచించారు.

యుద్ధాన్ని వెంటనే ఆపాలి..

ప్రొఫెసర్ హరగోపాల్

చిక్కడపల్లి, మార్చి 24 : మధ్య భారతంలో జరుగుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. భారత ప్రభుత్వం, సీపీఐ (మావోయిస్టు) పార్టీ భేషరతుగా కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చలు జరపాలని కోరారు. ఫీస్ డైలాగ్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ గోపాల్, విశ్వేశ్వరరావు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు కందిమల్ల ప్రతాప్ రెడ్డి,అడ్వకేట్ వెంకన్న, చెరుకు సుధాకర్, మాజీ ఎమ్మెల్యే క్రాంతి, జంపన్న, ప్రొఫెసర్ విజయ్‌కుమార్, జర్నలిస్టు దుర్గా ప్రసాద్, అడ్వకేట్స్ శాంత్, సోమ రామ మూర్తి. జి రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్ నిలిపేయాలి

ముషీరాబాద్, మార్చి24: ఆపరేషన్ కగారు పేరిట సాగుతున్న ఆదివాసి జాతి హననాన్ని నిలిపేయాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ డిమాండ్ చేసింది. ఇటువంటి చర్యలను రాజకీయ పార్టీలు ఖండించాలని అన్నారు. సోమవారం విద్యానగర్ మార్క్స్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సాదినేని వెంకటేశ్వరరావు, జేబీ చలపతిరావు, కే గోవర్ధన్, పీఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ వి సంధ్యలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర తమ రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో మారణకాండ కొనసాగుతుందని, కగార్ నిలిపియడానికి బీజేపీ యేతర పార్టీలు, ఇతర ప్రజా సంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జాతీయ నాయకురాలు జి ఝాన్సీ, సీపీఐ ఎంఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

శామీర్‌పేట, మార్చి 24 : పని ముగించుకుని ఇంటికి వెళ్తున్న ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో అనంత లోకాలకు వెళ్లిపోయాడు. ఈ సంఘటన జినోమ్ వాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకున్నది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. తుర్కపల్లికి చెందిన షాదుల్లా(27) ర్యాపిడో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం కొల్తూర్ వైపు నుంచి ఇంటికి వెళ్తుండగా.. తన బైక్ ను ఎదురుగా వస్తున్న ఆర్ కే ట్రావెల్స్ కు చెందిన బస్సు అతివేగంగా అజాగ్రత్తగా వస్తూ భారత్ బయోటెక్ ముందు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో షాదుల్లా తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న జీనోమ్ వ్యాలీ పోలీసులు శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధిత కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులో చెరువులోకి దూసుకెళ్లిన బైక్

శవాలుగా తేలిన ఇద్దరు

కుత్బుల్లాపూర్, మార్చి 24: మద్యం మత్తులో ద్విచక్ర వాహనంపై చెరువుగట్టుపై అతివేగంగా వెళ్తున్న క్రమంలో ప్రమాదవశత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెరువులో పడగా.. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఈ సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం..మెదక్ జిల్లా కంతి ప్రాంతానికి చెందిన నాందేవ్(44)భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి గత కొంత కాలం కిందట నగరంలోని కొంపల్లి ఉమామహేశ్వరనగర్ కాలనీలో ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ ఉంటున్నాడు. ఇటీవల తన మేనల్లుడు బాలాజీ(42) చూసేందుకు రావడంతో తనతో కలిసి ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనంపై దగ్గరలో ఉన్న వైన్స్‌షాపు వద్ద మద్యం సేవించడానికి వెళ్లారు. అయితే తిరిగి కొంపల్లి ఫాక్స్ సాగర్ చెరువు కట్టపై వస్తుండగా.. చీకటిగా ఉండటంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెరువులో పడింది. సోమవారం ఉదయం పేట్‌బషీరాబాద్ పోలీసులకు 100 ద్వారా వచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి చూడగా.. చెరువులో రెండు శవాలు తేలుతూ కనిపించాయి. స్థానికుల సహకారంతో పోలీసులు శవాలను బయటకు తీసి గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ అదుపుతప్పి.. ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 24 : ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. గోదావరిఖనికి చెందిన అతికెటి సిద్ధార్థ ఓయూ ఇంజినీరింగ్ కళాశాల మైనింగ్ ఇంజినీరింగ్ విభాగంలో ద్వితీయ సంవత్సరం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం కు చెందిన బంటు రాజుకుమార్ ప్రథమ ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. వారిద్దరూ ఓయూలోని హాస్టల్ లో ఉంటున్నారు. ఆదివారం అర్ధరాత్రి బైక్ పై విద్యానగర్ వైపు వెళ్తుండగా.. పుట్ పాత్‌ తాకి బైక్ అదుపు తప్పింది. దీంతో బైక్ పై ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వారిని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

మాదాపూర్, మార్చి 24: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన సోమవారం మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం... మదీనగూడలోని తులసినగర్ లో నివాసం ఉంటున్న వెంకట నరసింహ(77) చందానగర్ నుంచి మియాపూర్ వెళ్లే దారిలో విజయ సేల్స్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనగా.. స్థానికులు మదీనగూడలోని ఓ దవాఖానకు తరలించారు. సోమవారం సాయంత్రం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు సంతోష్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మూడు బైక్‌లను ఢీకొట్టిన డీసీఎం వాహనం

పలువురికి గాయాలు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 24 : డీసీఎంను అతివేగంతో నిర్లక్ష్యంగా నడిపి పలువురు క్షతగాత్రులయ్యేందుకు కారణమయ్యాడో డ్రైవర్. ఈ ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. సోమవారం ఉదయం 7 గంటల సమయంలో తార్నాక నుంచి ఉప్పల్ వైపు వెళ్తున్న ఓ డీసీఎం వేగంగా వచ్చి, సిగ్నల్ దగ్గర ఆగి ఉన్న మూడు బైక్ లను వేగంగా ఢీకొట్టింది. దాంతోపాటు పుట్ పాత్ రేలింగ్ ను సైతం ఢీకొనడంతో అది ధ్వంసమైంది. ఈ ఘటనలో రెండు ద్విచక్ర వాహనాలను నడుపుతున్న వారు స్వల్పంగా గాయపడ్డారు. మరో బైక్ నడిపిస్తున్న వ్యక్తి గాయపడగా, వెనుక కూర్చున్న అతడి తల్లి తీవ్రంగా గాయపడింది. వారందరినీ చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వాకింగ్ చేస్తూ 2వ అంతస్తు పైనుంచి పడి వ్యక్తి మృతి

మాదాపూర్, మార్చి 24: వాకింగ్ చేస్తూ ప్రమాదవశాత్తు 2 వ అంతస్తు పైనుంచి కిందపడి ఒకరు మృతి చెందిన సంఘటన సోమవారం మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం... మియాపూర్ మయూరి నగర్ దివ్య శక్తి అపార్ట్మెంట్ లో నివాసం ఉంటున్న పి. శ్రీనివాస రాజు (53) ఫ్లాట్ నంబర్ 203 లో కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. రెండవ అంతస్థులో ఉదయం 10 గంటల సమయంలో వాకింగ్ చేస్తుండగా.. ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడు. గమనించిన స్థానికులు సమీప దవాఖానకు తరలించగా.. అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమ పేరుతో బాలికను ముగ్గులోకి దింపి..

వెంగళరావునగర్, మార్చి 24 : ప్రేమ పేరుతో ఓ బాలికను ముగ్గులోకి దింపాడు ఓ కామాంధుడు. బాలిక ఇంట్లోనే ఆమె తల్లికి పట్టుబడ్డాడతను. కుమార్తెను వేధింపులకు గురి చేస్తున్నాడని ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. బాలాపూర్ ఎర్రకుంటకు చెందిన అబ్దుల్ రహీం (19) కు ఆన్ లైన్ ఇన్ స్టాలో మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసం ఉండే బాలిక (16)తో చాటింగ్ చేసేవాడు. ప్రేమిస్తున్నానని చెప్పి బాలికకు సెల్ ఫోన్ ను కానుకగా ఇచ్చి రోజూ ఫోన్ లో మాట్లాడేవాడు. ఓ రోజు అబ్దుల్ రహీం బాలిక ఇంటికే వచ్చాడు. బాలికతో గదిలో ఉండగా.. అంతలో ఆమె తల్లి వచ్చి నిలదీసింది. బిడ్డకు ఇచ్చిన ఫోన్ ను తిరిగి అతడికే ఇచ్చేసింది. ఇక నుంచి తన బిడ్డ జోలికి రావొద్దని చెప్పినా వినకుండా బాలికను వేధింపులకు గురిచేశాడు. దాంతో ఆ బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధురానగర్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★**చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ** కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. **NT-330722**

GOLD FINANCE

★**మీ బంగారం బ్యాంకుల్లోగానీ,** మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. **NT-329213**

★**మీ బంగారం మణప్పరం, ముత్తూట్,** మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916, స్పాట్ క్యాష్. **NT-330718**

OLD AGE HOME

★**వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు,** లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. **NT-329871**

PLOT FOR SALE

★**మంచి అవకాశం: యాదగిరిగుట్ట మండల పరిధిలో DTCP** వెంచర్ నందు గజం కే. 8,999/- యాదాద్రి - మాసాయిపేట మెయిన్ రోడ్ ఫేసింగ్ వెంచర్. పదిరోజుల్లో పూర్తిగా డబ్బులు చెల్లించిన వారికి ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర: 9948047653. **NT-329226**

WANTED

★**HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ &** ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. **NT-329224**

★**ఆఫీసులో పని చేయుటకు ఐదు** సంవత్సరాల అనుభవం కలిగిన డ్రైవర్లు కావలెను. అమీర్‌పేట్ చుట్టుప్రక్కల వారికి ప్రాధాన్యత. 9490413355. **NT-331069**

★**Wanted Bus Drivers to** work in Travels. Contact: 9908419428, 9849470703, 9885302345. **NT-10033**

★**త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు** వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. **NT-330663-All**

CHANGE OF NAME

★**I, SAMUEL JOHN, S/o. David Doddi,** R/o. H.No. 3-52-2, Plot No. 7, Subhash Nagar Colony, Kammaguda Village, Turkayamjal Mandal, Ranga Reddy, Telangana, have Changed My Name to DODDI SAMUEL JOHN for all purposes. **NT-13643**

★**I, NEETU AGARWAL, W/o. Vinay Kumar,** R/o. Flat No. 206, Geetanjali Apartments, A.G. Colony, Attapur, Hyderguda, Hyderabad, TG, have Changed My Name from NEETU GUPTA to NEETU AGARWAL for all purposes. **NT-220**

★**I, Service No. JC-166458Y, Rank: EX-SUB,** Name: KARNAIL SINGH GHOTRA, S/o. MEHAR SINGH GHOTRA, R/o. H.No. 1-5-1009/7, Plot No. 53 and 56, Bhoopathi Rao Nagar, Father Balaiah Nagar, Old Alwal, Secunderabad, Telangana, Pin-500 010. Changed My Name from KARNAIL SINGH to KARNAIL SINGH GHOTRA, vide affidavit Date: 24/03/2025, Sec-bad. **NT-330724**

★**I, ANUP AGARWAL, S/o. Laxmikant** Agarwal, R/o. Flat No. 202, Suresh Niwas, H.No. 1-2-217/16/2/A, Domalguda, Hyderabad-29, have Changed My Name from ANUP AGARWAL to ANUP KUMAR AGARWAL. Henceforth, I shall be known as ANUP KUMAR AGARWAL for all purposes. **NT-336255**

★**We, NANDIBHATLA SOMASEKHARA BHARADWAJ** & NANDIBHATLA PRIYANKA, Residing at Plot No. 60, 25-40-32/2/A, Kalyan Nagar, Malkajgiri East, Hyderabad, Telangana. Hereby announce that we have Changed our Daughter Name from NANDIBHATLA SRI AADYA SAMHITHA SAVITRI to NANDIBHATLA SRI AADYA for all purposes. An affidavit attested by N.Srinivas on 21-03-2025. **NT-336255**

★**I, DESAVENI RANI, W/o. Desaveni Ranjith** Kumar, H.No. 4-3-1/12/Q, Thulasi Nagar, Jagityal, District: Jagityal, Telangana. In My Passport No: U6689193, My Name is mentioned as DESAVENI RANI, My Original Name is DESHAVENI RANI and also My Husband Name is mentioned as DESAVENI RANJITH KUMAR, My Husband's Original Name is DESHAVENI RANJITH KUMAR. **NT-336255**

★**I, SURAJ BASHA B PHATAN, S/o. Pathan** Umar Basha, R/o. 3-3-5/27, Bharath Nagar, Ramanthapur, Hyderabad-13, have Changed My Name is SURAJ BASHA PATHAN. **NT-Rajeev**

★**I, J.RADHA, W/o. Jellala Someshwar** Reddy, R/o. 43-44, Dammaiguda Village, Nagaram, Medchal-Malkajgiri District, Telangana. I have Changed My Name is JELLELLA RADHABAI, W/o. Jellella Someshwar Reddy. **NT-0000**

పేరు మార్పు

★**నేను, శిల్పా ధోడాప్కర్, W/o. శశాంక్ అనంత్ ధోడాప్కర్,** వయస్సు: 51y, R/o. 3A 1707, SMR వినయ్ ఫౌంటెన్‌హెడ్, హైదర్ నగర్, హైదరాబాద్, TG-500 049. నా పేరును ''శిల్పా శశాంక్ ధోడాప్కర్''గా మార్చుకున్నాము (అఫిడవిట్ నెం. Z484839, తేది: 21/03/2025). **NT-47973**

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

పేరు మార్పు

★**నేను, పార్థ్ ధోడప్కర్, S/o. శశాంక్ అనంత్ ధోడాప్కర్,** వయస్సు: 18y, R/o. 3A 1707, SMR వినయ్ ఫౌంటెన్‌హెడ్, హైదర్ నగర్, హైదరాబాద్, TG-500 049. నా పేరును ''పార్థ్ శశాంక్ ధోడాప్కర్''గా మార్చాము (అఫిడవిట్ నెం. Z484815, తేది: 15/03/2025). **NT-47972**

★**నేను, రుచా ధోడాప్కర్, D/o. శశాంక్ అనంత్ ధోడాప్కర్,** వయస్సు: 23y, R/o. 3A 1707, SMR వినయ్ ఫౌంటెన్‌హెడ్, హైదర్ నగర్, హైదరాబాద్, TG-500 049. నా పేరును ''రుచా శశాంక్ ధోడాప్కర్''గా మార్చుకున్నాము (అఫిడవిట్ నెం. Z484817, తేది: 15/03/2025). **NT-47971**

LOST

★**I, SATHURI PRAVEEN KUMAR, S/o.** Sathuri Babu Kumar, H.No. 12-13-880, Hanuman Nagar, Tarnaka, Sec-bad, Hyd., T.S-500 017. I Lost My Original Passport bearing Number: P9294342, Date of Issue: 04-04-2017, while travelling in Bus from Tarnaka. If found, Call: 72073 52069. **NT-329889**

★**I, SHESHADRI SRINIVAS RAMAN, S/o.** Srinivasa Raman, R/o. H.No. 1-4-162/28, Manik Sai Enclave, Sinikpuri, Kapra, Secundrabad, TS-500 094. I have Lost My Original Sale Deed Document No. 5275/2002, Dated 09/10/2002, while travelling from My House to Axis Bank, AS Rao Nagar. If anyone found, please Call: 9701551118. **NT-329890**

డాక్యుమెంట్లు పోయినవి

★**నా పేరు రమేష్ గౌడ్ కొండాని, తండ్రి: నరసిములు** గౌడ్ కొండాని, నివాసం: 5-90/10, శాంతి నగర్, హైదర్షాకోట్-500 092. నా ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు మూడు (03) పోయినవి. 1) అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ GPA డాక్యుమెంట్ నెం. 2285/2012, 2) డాక్యుమెంట్ నెం. 256/2019 & 3) డాక్యుమెంట్ నెం. 1177/2019. ఇవన్నీ SRO రాజేంద్రనగర్ వద్ద నమోదైనవి. నా ఇల్లు శాంతినగర్ కాలనీ నుండి నార్సింగి వైపుకు ప్రయాణిస్తుండగా పై లింక్ డాక్యుమెంట్లు పోయినవి. ఎవరికైనా దొరికితే సంప్రదించండి: 9985323190. **NT-Rajesh**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205